RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్ దినపత్రిక

వరంగల్ సంపుటి : 3, సంచిక : 277 | బుధవారం అక్టోబర్ 08, 2025 | పేజీలు : 4 వెల : రూ.3-00



**రాకేష్ కిషోర్ న్యాయవాదిని కఠినంగా శిక్షించాలి**

3లో..

# స్టే ఇవ్వలేం





## - గ్రూప్-1 నియామకాలపై..: సుప్రీం కోర్టు స్పష్టీకరణ

- ☐ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులపై సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించిన అభ్యర్థులు
- ☐ రాష్ట్ర హైకోర్టు తుది ఉత్తర్వులకు అనుగుణంగానే నియామకాలు
- ☐ పిటిషన్లపై విచారణ వీలైనంత త్వరగా ముగించాలని సూచన

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**

తెలంగాణ గ్రూప్-1 నియామకాలపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. రాష్ట్ర హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చే తుది ఉత్తర్వులకు అనుగుణంగా నియామకాలు ఉండాలని స్పష్టం చేసింది. గ్రూప్-1 నియామకాలపై ఇటీవల హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై పలువురు అభ్యర్థులు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక అయిన వారికి నియామక పత్రాలు అందిచడంపై స్టే ఇవ్వాలని వారు కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయమాల్య బాగ్చిల ధర్మాసనం విచారణ జరిపింది. సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులపై డివిజన్ బెంచ్ మధ్యంతర ఆదేశాలు ఇవ్వడంపైనా అభ్యర్థుల తరఫు న్యాయవాది అభ్యంతరం తెలిపారు. వాదనల అనంతరం స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.

**- త్వరగా పిటిషన్లపై విచారణ ముగించాలి**

ఈ కేసుకు సంబంధించిన ప్రధాన పిటిషన్లు అన్నీ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో ఈ నెల 15న విచారణకు రానున్న నేపథ్యంలో జోక్యం చేసుకోవడానికి నిరాకరిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. ఈలోగా చేపట్టిన నియామకాలు అన్ రిట్ అప్పీల్స్‌పై ఇచ్చే ఫలితానికి లోబడి ఉంటాయని, హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పాటించాలని ధర్మాసనం సూచించింది. అవకాశం ఉన్నంత త్వరగా పిటిషన్లపై విచారణ ముగించి తగిన ఆదేశాలు ఇవ్వాలని ధర్మాసనం సూచించింది. ఈ కేసుకు ప్రాధాన్యత ఇచ్చి విచారణ పూర్తి చేయాలని సూచిస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై విచారణను ధర్మాసనం ముగించింది.

# కౌంటింగ్ కేంద్ర ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**వేద న్యూస్,వరంగల్ ప్రతినిధి :**

స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్ కేంద్ర ఏర్పాట్లను మంగళవారం వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్తు సీఈఓ రామిరెడ్డిలతో కలసి ఏనుమాములుగా మార్కెట్ యార్డులో వరంగల్ జిల్లాలోని 11 మండలాలకు సంబందించిన జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను, క్షేత్రస్థాయిలో పరిశీలించి పటిష్టంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ లోని గోడౌన్ నెంబర్ 17ఏ, 17బి, 17సి, 17డి గదులను కలెక్టర్ పరిశీలించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఏర్పాట్లకు గాను గదుల విస్తీర్ణాన్ని పరిశీలించారు. పోలింగ్ అనంతరం జిల్లాలోని 11 మండలాల బ్యాలెట్ బాక్స్ లను భద్రపర్చడానికి స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాళ్లు పక్కపక్కనే ఉండేలా చూడాలన్నారు. ప్రతి కౌంటింగ్ హాల్లో మండలానికి సుమారుగా 14 టేబుళ్లు చొప్పున 11 మండలాలకు కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేయాలని, ఏ విధంగా అమరిస్తే సౌకర్యంగా ఉంటుందో పక్కా ప్రణాళిక చేయాలన్నారు. కౌంటింగ్ లలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను అధికారులు సమీక్షించుకోవాలని, కౌంటింగ్ కొరకు కౌంటింగ్ సిబ్బంది, ఎజెంట్స్, ప్రవేశం, బయటకు వెళ్లేదారి వేర్వేరుగా బ్యారిగేట్లతో ఉండాలని, అదే విదంగా ఎన్నికల భద్రత, విద్యుత్, వి.ఐ.పి పార్కింగ్, పోలింగ్ ఏజెంట్లుకు కావాల్సిన నీటి, టాయిలెట్స్ సౌకర్యం, పార్కింగ్ లలో ఏటువంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను చేసుకోవాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల ,



ప్రాంతాలలో భద్రత అత్యంత కట్టుదిట్టంగా ఉండాలన్నారు. సీసీ కెమెరాలతో నిరంతర నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల సామగ్రి గది, కమ్యూనికేషన్ గది, అబ్జార్వర్ల గది ఏర్పాటు చేసే ప్రాంతాలను పరిశీలించారు.అవసరమైన మరమ్మత్తులు, సరిపడా లైటింగ్, కావలసిన వసతులతో పటిష్టమైన ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ కల్పన, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, హౌసింగ్ పిడి గణపతి,తహసీల్దార్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదిపై జీవితకాల నిషేధం విధించాలి

**వేద న్యూస్, వేములవాడ:**



సుప్రీంకోర్టులో కేసు విచారణ సమయంలో చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై సోమవారం ఓ లాయర్ డయాస్ వద్దకు వెళ్లి షూ తీసి ఆయనపై విసిరేందుకు ప్రయత్నిం చడం రాజ్యాంగంపై దాడి అని వేములవాడబార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం అన్నారు. మంగళవారం దాడికి ప్రయత్నిం చడా న్ని నిరసిస్తూ కోర్టు ప్రధాన ద్వా రం ముందు న్యాయవాదులతో నిరసన తెలిపి కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజే పై దాడికి యత్నించిన లాయర్ పై జీవితకాల నిషేధం విధించాలని, భారత రాజ్యాంగ రక్షకుడైన చీఫ్ జస్టిస్ పై దాడిపట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా వ్యవహరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కట్కం జనార్దన్, క్రీడల కార్యదర్శి మనోహర్, నాగుల సత్యనారాయణ ,విద్యాసాగర్ రావు, దేవేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రాను అభినందించిన హైకోర్టు

- చెరువుల పునరుద్ధరణను యజ్ఞంలా చేస్తోంది
- బతుకమ్మకుంటను చూస్తే ముచ్చటేస్తోంది
- టీడీఆర్‌పై ప్రభుత్వం సరైన విదానాన్ని రూపొందించాలి
- హైడ్రాను ప్రశంసించిన న్యాయమూర్తి జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి




డెస్క్ : నగరంలో చెరువుల అభివృద్ధిని ఓ యజ్ఞంలా చేస్తోందని కితాబిచ్చింది అందుకు నగరంలో అభివృద్ధి చెందిన చెరువులే సాక్ష్యమని పేర్కొంది. మరీ ముఖ్యంగా బతుకమ్మకుంట అభివృద్ధిని చూస్తే ముచ్చటేస్తోంది ఆక్రమణలకు గురై చెత్తకుప్పలా, పిచ్చిమొక్కలతో అటువైపు చూడాలంటే

మిగతా 4వ పేజీలో..

# నేను మంత్రి కావడం మా సామాజికవర్గంలో పుట్టడం తప్పా..?

**- త్వరలోనే సోనియాగాంధీ, రాహుల్, ఖర్గే, మీనాక్షి నటరాజ్‌ను కలుస్తా.. : అడ్లూరి లక్ష్మణ్**

డెస్క్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ప్రచారంపై సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పందించారు. తనపై చేసిన వ్యాఖ్యలపై పొన్నం ప్రభాకర్ స్పందించాలని డిమాండ్ చేశారు. తాను పక్కన ఉంటే మరో మంత్రి వివేక్ ఓర్చుకోవడం లేదని, లేచి వెళ్లి పోతున్నారని ఆరోపించారు. పొన్నం మాదిరిగా అహంకారంగా మాట్లాడటం తనకు రాదని అన్నారు. ఆయన తన తప్పు తెలుసుకుంటారని అనుకున్నానని ఇప్పటికీ మారకపోతే తర్వాత జరిగే పరిణామాలకు ఆయన బాధ్యత వహించాల్సి ఉంటుందని అడ్లూరి వ్యాఖ్యానించారు. త్వరలోనే సోనియాగాంధీ, రాహుల్, ఖర్గే, మీనాక్షి నటరాజ్‌ను



కలుస్తానని అడ్లూరి లక్ష్మణ్ వెల్లడించారు. తాను మాదిగ సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని కాబట్టే మంత్రి పదవి వచ్చిందని

మిగతా 4వ పేజీలో..

వేద న్యూస్

బుధవారం అక్టోబర్ 08, 2025

## కాళేశ్వరాయంలో కాల సర్పదోష పూజలు



**వేద న్యూస్,భూపాలపల్లి:**

దక్షిణ కాశిగా పేరుపొందిన శ్రీ కాళేశ్వరాలయంలో మంగళ వారం రోజున కాలసర్ప దోష పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయానికి వచ్చిన భక్తులు గోదావరి పుణ్య స్నానాలు ఆచరించారు. అనంతరం ఆలయనకి వచ్చి కాలసర్ప దోష పూజలు నిర్వహించి తదనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదలు స్వీకరించారు.

## ప్రణాళిక ప్రకారం విస్తరణ పనులు పూర్తి చేయాలి

**వేద న్యూస్, వేములవాడ:**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం విస్తరణ, అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. హరిత ఆదేశించారు.ముందుగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని కలెక్టర్ మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆమెకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం కళ్యాణ మండపంలో వేద పండితులు, ఆలయ అర్చకులు కలెక్టర్ కు ఆశీర్వచనం చేశారు. వారికి ఆలయ ఈఓ రమాదేవి ప్రసాదం అందజేశారు. ఆలయ ప్రాంగణంలో చేపడుతున్న కట్టడాల కూల్చివేత పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం విస్తరణ, అభివృద్ధిపై ఆలయ అతిథి గృహంలో వీటీఏడీఏ, ఆలయ అధికారులు, అర్చకులు, ఆర్ %అ బీ, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆలయ విస్తరణ, అభివృద్ధిపై రూపొందించిన నమూనాను కలెక్టర్ కు క్షేత్ర ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి విపులంగా వివరించారు. ప్రస్తుతం ఉన్న భవనాల కూల్చివేత పనులు, ప్రణాళిక ప్రకారం చేపడుతున్న చర్యలపై ఆరా తీశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. హరిత మాట్లాడారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు మెరుగైన సదుపాయాలు, మౌలిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులకు వీటీఏడీఏ ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఆలయ విస్తరణకు పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. రోజూ వారీగా చేపట్టే పనుల వివరాలు ఇవ్వాలని సూచించారు. నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని కాంట్రాక్టర్ కు ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రతి రోజూ ముఖ్యమైనది, ఒక్కరోజు కూడా వృథా చేయకుండా పనులు కొనసాగించాలని తెలిపారు.

వచ్చే మేడారం సమ్మక్క – సారలమ్మ జాతరకు ముందు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఇబ్బందులు కలగకుండా పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెలలో శృంగేరి పీఠాధిపతులు రానున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. సాధ్యాసాధ్యాలను పరిశీలించి పనులు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని, క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.

**భీమేశ్వర ఆలయంలో క్షేత్ర స్థాయిలో పరిశీలన**

భీమేశ్వర ఆలయంలో భక్తుల సౌకర్యార్థం అభిషేకం, అన్న పూజ, కోడె క్యూలైన్లో, కౌంటర్స్, ప్రసాదం తయారీ విభాగం ,నిత్య కళ్యాణము, సత్యనారాయణ వ్రతం మండపంతోపాటు పలు ప్రదేశాలను ఆలయ అధికారులు, ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. సమావేశంలో ఆర్%అ%బీ సీఈ రాజేశ్వర్ రెడ్డి, ఆలయ ఈఓ ఎల్.రమాదేవి, క్షేత్ర ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి, ఆర్%అ%బీ ఈఈ నరసింహ చారి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, వీటీఏడీఏ సెక్రటరీ అన్సార్, ఆలయ అర్చకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాషాయ జెండా ఎగరడం ఖాయం

**వేద న్యూస్, వరంగల్ :**

స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం సత్యం కన్వెన్షన్ హాల్ లో మంగళవారం బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎన్నికల కన్వీనర్ మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ మరియు మాజీ పార్లమెంటు సభ్యులు ప్రొఫెసర్ అజ్మీరా సీతారాం నాయక్, మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, డాక్టర్ టి. రాజేశ్వరరావు, రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కంభంపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఏ ఎన్నికలైనా భారతీయ జనతా పార్టీ గెలుపు ఖాయమని, దేశ అభివృద్ధికి పాటుపడేది ఒక్క బిజెపి పార్టీయే అని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమావేశంలో బీజేపీ అధిష్ఠానం జడ్పీటీసి, ఎంపీటీసీ ఎన్నికలలో పోటీచేసే ఆశావహుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. జడ్పీటిసి అభ్యర్థులు ఆశావహులు ఒక్కో మండలంలో దరఖాస్తులు నాలుగు నుండి ఐదు ఇంకొక మండలంలో ఐదు నుండి ఆరు మిగితా మండలాల్లో పదికి పైనే ఆశావహులు ఉన్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కార్యకర్తలను గెలిపించుకొని నాయకులుగా చూడాలనే పిలుపు వరంగల్ జిల్లాలో గ్రామ గ్రామాన యువతలో, కార్యకర్తల్లో బలంగా వెళ్ళిందనీ పేర్కొన్నారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కారు అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఒక్క సంకేమ పథకాన్ని అమలు చేయకుండా ప్రజల్ని మోసం చేసిందన్నారు. ఏ మొహం పెట్టుకుని కాంగ్రెస్ స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడుగుతుందని విమర్శించారు. రైతులకు సన్న వడ్ల కు బోనస్, చేయుత పెన్షన్ 4 వేలకు పెంపు గాలికి వదిలేసిందని గంట రవికుమార్ ఆరోపించారు.

దేశంలోని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కేంద్రం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ముఖ్యంగా రైతు సంక్షేమమే ప్రధాని మోడీ ధ్యేయం అన్నారు. పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి%శీ% దని విమర్శించారు. అవినీతి, అక్రమాల్లో కల్వకుంట్ల కుటుంబం కూరుకుపొయ్యారు.దీంతో ప్రజలందరూ బిజెపి వైపు చూస్తున్నారని స్పష్టం చేశారు. బరిలో ఎవరు నిలిచినా కలిసికట్టుగా పని చేసి స్థానిక ఎన్నికల్లో పార్టీకి అధిక సంఖ్యలో సీట్లు సాధించాలని శ్రేణులను మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ కోరారు. ఈసారి ప్రతీ గ్రామంలో కాషాయ జెండా ఎగరడం ఖాయం అని పేర్కొన్నారు. పార్టీ కోసం పనిచేసే ప్రతీ కార్యకర్తకు గుర్తింపుంటుందని స్పష్టం చేశారు.ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకు వివరించాలి, గ్రామాల్లో బీజేపీ చేసిన అభివృద్ధిని చూపించాలనీ పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికల్లో కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటుందని పేర్కొన్నారు. వరంగల్ జిల్లాలోని ప్రతి పల్లె యువత ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, గురుమూర్తి శివకుమార్, రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, పి ఏ సి ఎస్ చైర్మన్ జక్కు రమేష్, వనం రెడ్డి, పార్లమెంటు కన్వీనర్ తాళ్ల పెల్లి కుమారస్వామి, మాజీ జడ్పిటిసి సునీత గార్లు మరియు స్థానిక సంస్థల ఎన్నికల మండల ప్రభరీలు, కన్వీనర్లు, మండల అధ్యక్షులు మరియు జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమగ్ర సస్యరక్షణపై శిక్షణ

**– అంతర్జాతీయ పత్తి దినోత్సవం సందర్భంగా.. – డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ, బీసీఐ ప్రాజెక్టు ఆధ్వర్యంలో..**

**వేద న్యూస్, ఇల్లందకుంట:**




అంతర్జాతీయ పత్తి దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల పరిధిలోని లక్ష్మాజిపల్లి గ్రామంలో హనుమాన్ టెంపుల్ దగ్గర.. డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ, బీసీఐ ప్రాజెక్టు ఆధ్వర్యంలో రైతులకు, కూలీలకు నాణ్యమైన పత్తి పండించడం కోసం పత్తి పంటలో సమగ్ర సస్యరక్షణ పై శిక్షణ కార్యక్రమం మంగళవారం ఏర్పాటు చేశారు.

**– సేంద్రియ వ్యవసాయం చేయాలి**

కార్యక్రమంలో బీసీఐ క్షేత్ర సహాయకుడు ఈరబోయిన సతీష్ మాట్లాడుతూ ..మన తాత ముత్తాతలు సేంద్రియ వ్యవసాయం చేసి మనకు చక్కటి సారవంతమైన భూమిని, వాతావరణాన్ని కలుషితం కాకుండా మనకు అందజేశారని పేర్కొన్నారు.మనం కూడా మన భూమిని భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని.. ప్రతీ రైతు వారి ఇంటి అవసరాల కోసం సహజ సిద్ధమైన సేంద్రియ వ్యవసాయం చేయాలని సూచించారు. తద్వారా మన కుటుంబాన్ని,గ్రామాన్ని, దేశాన్ని సారవంతమైన దేశంగా మార్చగలుగుతామని స్పష్టం చేశారు.ఈ సహజ సిద్ధమైన వ్యవసాయ కార్యక్రమంలో భాగంగా వేపగింజల కషాయం, నీమాస్త్రం, వేస్ట్ డీకంపోజర్, జీవామృతం, ఘనజీవామృతం మొదలగు కషాయాల తయారీ విధానం గురించి వివరించినట్టు వెల్లడించారు.

**– రసాయనాల వాడకాలతో ఇబ్బందులు, ఆర్థికనష్టం**

పంట ఆర్థిక నష్ట పరిమితి స్థాయి దాటిన తర్వాత మాత్రమే తక్కువ విష ప్రభావం కలిగిన పురుగుమందులను బొట్టు పద్ధతిలో చేసుకోవాలని.. పురుగు మందుల పిచికారి సమయంలో తప్పనిసరి సరైన పరికరాలతో సరైన వాతావరణ పరిస్థితుల్లోనే పిచికారి చేయాలని స్పష్టం చేశారు. 18 సంవత్సరాలు నిండిన ఆరోగ్యవంతమైన వ్యక్తులు పురుగుమందులపై శిక్షణ నైపుణ్యం కలిగి ఉండాలని, గర్భిణులు, బాలింతలు పిచికారి సమయంలో వెళ్ళినట్లయితే అనారోగ్యం, అంగవైకల్యం వస్తుందని హెచ్చరించారు. వాడిన పురుగుమందు డబ్బాలను నిర్వీర్యం చేయాలని, తద్వారా నీటి ఆవరణ వ్యవస్థ కాపాడవచ్చని తెలిపారు. రసాయన పురుగుమందులు, రసాయన ఎరువులు అధికంగా వాడటం వల్ల రైతులకు ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యం సమస్యలు వస్తున్నాయని చెప్పారు. కావున రైతులు రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులను మాత్రమే వాడాలని సూచించారు. రసాయన పురుగుమందుల వాడకం వల్ల కలిగే నష్టాలు వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. తదానంతరం ప్రపంచ పత్తి దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సమావేశంలో గ్రామ రైతులు, కూలీలు మాట్లాడుతూ.. బీసీఐ ప్రాజెక్టు కోఆర్డినేటర్ బొట్ల సతీష్ కుమార్, క్షేత్ర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీసీఐ క్షేత్ర సిబ్బంది ఈరబోయిన సతీష్, కంచం అనిల్, రావుల రాకేష్, పెద్ది గణేష్, గ్రామ రైతులు మరియు కూలీలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ

**వేద న్యూస్ ,శాయంపేట:**



బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ బాకీ కార్డు ప్రజలకు ఇస్తూ, వివరిస్తూ శాయంపేట గ్రామంలో ప్రచారం నిర్వహించారు.రైతులకి ఇస్తామని చెప్పిన రైతుబంధు ఇవ్వలేదు, రైతు ఋణమాఫీ చేయలేదు,మహిళలకు ఇస్తామన్నా రూ. 2500ఇవ్వలేదు, వృద్ధులకు రూ 4000, వితంతువులకి రూ 4000, వికలాంగులకి 6000పెన్షన్స్ పెంచనులేదు, కళ్యాణలక్ష్మీ లక్ష రూపాయలు కేసీఆర్ ఇస్తే తులం బంగారం ఇస్తామని ఇవ్వ లేదన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటేయ్యండి అంటూ వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇదిగో మా బాకీ కార్డు, మాకు రావాల్సిన బాకీ ఇవ్వండి అంటూ అడగాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో శాయంపేట మాజీ మెతుకు తిరుపతిరెడ్డి ,మండల పార్టీ అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి ,మాజీ సర్పంచులు వల్పదాస్ చంద్రమౌళి, మారపల్లి నందం ,శాయంపేట పీఏసీఎస్ మాజీ చైర్మన్ కుసుమ శరత్, మాజీ ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్ యూత్ మండల అధ్యక్షుడు మారపల్లి మోహన్ గ్రామ ,పార్టీ అధ్యక్షులు గాజె రాజేందర్, దైనంపల్లి కరణ్ బాబు, రంగు మహేందర్, ప్రభాకర్, కర్ణాకర్ ,ముంజాల నాగరాజు, గంగుల కృష్ణారెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిషేధిత గుడుంబా పట్టివేత


**వేద న్యూస్, శాయంపేట:**



ప్రభుత్వ నిషేధిత గుడుంబా పట్టివేత. శాయంపేట ఎస్సై జక్కుల పరమేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం పోలీసులు తమ సిబ్బందితో శాయంపేట మండలంలోని సూర్యానాయక్ తండా గ్రామం నందు పెట్రోలింగ్ చేస్తుండగా బానోతు వసంత సూర్యానాయక్ తండా ఇంటి వద్ద ప్రభుత్వనిషేధిత గుడుంబా అమ్ముతున్నా దనే నమ్మదగిన సమాచారం రాగా వెంటనే వెళ్ల గా వారింట్లో గుడుంబా అమ్ముతూ కనిపించగా వెంటనే పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి పద్దెనిమిది లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని అట్టి వ్యక్తిని అదుపులోకి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జక్కుల పరమేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గుడుంబాను అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## బీసీ కులాల అభివృద్ధికి కృషి చేస్తా

**వేద న్యూస్, చొప్పదండి**



తెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర కమిటీ విస్తరణలో భాగంగా రాష్ట్ర అధ్యక్షుడు బెల్లపు దుర్గారావు అధ్యక్షతన మరియు ప్రధాన కార్యదర్శి కీర్తి యుగేందర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం లో కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణానికి చెందిన మొలుమూరి రమేష్ తెలంగాణ బీసీ ఫెడరేషన్ సమితి రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మొలుమూరి రమేష్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వెనుకబడిన బీసీ కులాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. నా నియమాకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పొన్నం ప్రభాకర్‌పై ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు

డెస్క్ :తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌పై ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు దాఖలైంది. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని, అందుకు ఆయనపై అట్రాసిటీ కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. సహచర మంత్రి అన్న విజ్ఞత లేకుండా, ప్రజల్లో ఉన్నామనే ఆలోచన లేకుండా మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రి లక్ష్మణ్‌ను దూషించడం సరికాదని, దీనిని తాము ఖండిస్తున్నామని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలను తక్షణమో సుమోటోగా స్వీకరించి అట్రాసిటీ కేసు నమోదు చేయడంతోపాటు కమిషన్ తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, అసెంబ్లీ స్పీకర్, కార్యదర్శిల దృష్టికి తీసుకువెళ్లాలని వారు కోరారు.

# స్ట్రాంగ్ రూము, ఓట్ల లెక్కింపు ఏర్పాట్లను పరిశీలన



**వేద న్యూస్,భూపాలపల్లి:**

కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎంపిటిసి, జడ్పిటిసి మరియు సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూములు మరియు ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూములు భద్రత, సీసీ కెమెరా, పోలీస్ బందోబస్తు మరియు ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగంపై ఆయన ఆరా తీశారు. ఎన్నికల సమయంలో ఎటువంటి లోపాలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచిస్తూ, లెక్కింపు రూముల్లో విద్యుత్, లైటింగ్, భద్రత వంటి అన్ని సౌకర్యాలు సక్రమంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎంపిడివోలు అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సౌకర్యాలు కల్పనపై ధ్రువీకరణ ఇవ్వాలని స్పష్టం చేశారు. దివ్యాంగులకు ర్యాంపు, మూడు చక్రాల సైకిళ్ళు అందుబాటులో ఉంచేలా శిశు సంక్షేమ అధికారి మల్లీశ్వరి నోడల్ అధికారిగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎంపిడిఓ బాబు, తహసీల్దార్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భయంతోనే అబద్ధపు ప్రచారాలు..!




**వేద న్యూస్, శాయంపేట:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోతామని భయంతోనే అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని శాయంపేట మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి అన్నారు. వారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల అధ్యక్షుడు మాట్లాడుతూ నిన్న కాంగ్రెస్ మండల నాయకులు మాట్లాడుతూ పిఏసిఎస్ లో 15 లక్షల అవినీతి జరిగిందని ఆరోపణలు చేస్తున్నారు, ప్రభుత్వం మీది చేతనైతే దీనిపై ఎంక్వయిరీ చేయండి, చర్యలు తీసుకోండి అంతేగాని విజ్ఞత లేకుండా మాట్లాడవద్దని వారన్నారు. లక్ష 15 వేల కోట్ల కాళేశ్వరం అవినీతి జరిగిందంటున్నారు. అసలు ప్రాజెక్టు మొత్తం ఖర్చు 86,000 కోట్లు మాత్రమే, లక్ష 15 వేల కోట్ల అవినీతి అనడం విజ్ఞత లేకుండా మాట్లాడడమే. ఇప్పుడు కాళేశ్వరం మరమ్మతులకు టెండర్లు పిలుస్తున్నారు ఇన్ని రోజులు రైతులకు నీళ్లు ఇవ్వకుండా మొద్దు నిద్ర పోవడానికి కారణం ఏంటి? కెసిఆర్ పై దుశ్రప్రచారం చేసే ధ్యాస అభివృద్ధి చేయడంలో లేదు అని ఎద్దేవా చేశారు. రైతులకు యూరియా అందివ్వకుండా ఒక్క యూరియా బస్తా కోసం లైన్లో నిలబడుతూ, చెప్పులు పెడుతూ అవస్థలు పడుతుండే వారి అవసరాలు తీర్చలేని ప్రభుత్వం ఎందుకు వారు ప్రశ్నించారు. శాయంపేట మండలంలో గండ్ర దంపతులు గ్రామ ,గ్రామాన మండల కేంద్రంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశారు. ప్రజలు అభివృద్ధి ఫలాలను అందుకున్నారు వారు మర్చిపోవడం లేదు. ఇదే క్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నిధులు తీసుకొచ్చి శంకుస్థాపన చేసిన పనులను పూర్తి చేయకుండా వేసిన శిలాఫలకాలనే మళ్ళీ వేస్తూ కాలయాపన చేస్తూ రెండు సంవత్సరాలలో మీరు చేసిన అభివృద్ధి ఏది. స్థానిక సంస్థల్లో ఓడిపోతామనే భయంతో, నిరాశా, నిస్పృహలతో మీరు చేసే ఆరోపణలు, చీటికిమాటికి ప్రెస్ మీట్ లు పెట్టి చేసే అబద్ధపు ప్రచారాలను ప్రజలు గమనిస్తున్నారు కావున ఇకనైనా ఇలాంటివి మానుకొని అభివృద్ధిపై దృష్టి పెట్టాలి వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, రామ్ శెట్టి లక్ష్మారెడ్డి,మారపెల్లి నందం, మారపెల్లి మోహన్,అరికెళ్ల ప్రసాద్ దైనంపల్లి సుమన్ , కుసుమ శరత్, వల్పదాసు చంద్రమౌళి,గడిపే విజయ్, కరుణ్ బాబు, రంగు మహేందర్, కృష్ణారెడ్డి, దైనంపల్లి సుమన్, కర్ణాకర్, పాషా, కుథాటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పొన్నం బహిరంగంగా క్షమాపణ చెప్పాలి



**వేద న్యూస్, కరీంనగర్ :**

అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని దున్నపోతు పని అహంకార భావంతో అవమానపరిచిన పొన్నం ప్రభాకర్ వ్యవహారం పట్ల మంగళవారం పత్రిక విలేకరుల సమావేశంలో కంసాల శ్రీనివాస్ రాష్ట్ర దళిత సంఘాల నాయకులు మాజీ కార్పొరేటర్ మాట్లాడారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని పాత్రికేయుల ముందు దున్నపోతు అని అవమానించడం పట్ల కేవలం అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాదిగ నాయకుడు అయినందునే దున్నపోతు అని సంబోధించడం అనేది మాదిగల అందరిని అవమానపరిచిన సంఘటన

ఈ విషయంలో మాదిగ జాతి మొత్తం తీవ్రంగా పరిగణిస్తూ ఖండిస్తున్నదని అన్నారు. ఈ విషయం పట్ల అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రియాక్షన్ కొరకు మేము వేచి చూస్తున్నామని, ఆయన చాలా బాధపడినట్లుగా కేవలం నేను మాదిగ కులం కు చెందిన నాయకుడిని కావడం వలన నన్ను ఇంత అహంభావంతో పొన్నం ప్రభాకర్ దున్నపోతు అని అవమానపరిచాడని, ఇంత సమయం గడిచినా కూడా ఇప్పటివరకు నాకు కనీసం ఫోన్ చేసి కూడా తను క్షమాపణ చెప్పలేదని బాధతో వీడియో రిలీజ్ చేసిన తర్వాత వెంటనే దళిత సంఘాల తరఫున మేము స్పందిస్తున్నాం అని అన్నారు. అహంభావంతో దున్నపోతు అని అనడమే కాకుండా ఇప్పటివరకు కనీసం పశ్చాతాపం కూడా పడకుండా మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యవహరిస్తున్నారు. ఇది సరైనది కాదని, సహచర మంత్రిని అవమానపరిస్తే దళిత జాతికి సంబంధించిన వివేక్ వెంకటస్వామి మంత్రివర్యులు కూడా స్పందించలేదు ఖండించలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఈ విషయంలో స్పందించలేదు. ఇదే ఒక రెడ్డి మంత్రిని లేదా అగ్రవర్ణాలకు సంబంధించిన మంత్రిని ఇంకో దళిత మంత్రి ఇలా అవమానపరిస్తే సీఎం రేవంత్ రెడ్డి స్పందించకుండా ఉండేవాడా? అని ప్రశ్నించారు. ఇదే లక్ష్మణ్ కుమార్ ఇంకో మంత్రిని లేదా పొన్నం ప్రభాకర్ ని దున్నపోతు అని సంబోధిస్తే ముఖ్యమంత్రి చూస్తూ ఊరుకునేవాడా? వెంటనే లక్ష్మణ్ కుమార్ ని మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేసేవారు కాదా, మాదిగ జాతి మొత్తం ముక్తకంఠంతో ఖండిస్తున్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మాదిగల పట్ల ప్రేమ ఉంటే ప్రభుత్వం తరఫున మంత్రి పొన్నం ప్రభాకర్ మీద ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

అలాగే పొన్నం ప్రభాకర్ ని మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలి. లేదా మాదిగ జాతి ఆగ్రహానికి గురికాక తప్పదు అని హెచ్చరిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మారుముల్ల సాంబయ్య, దరిపల్లి క్రాంతి, కల్లపల్లి నవీన్, చిలుముల మహేందర్, వడ్లూరి ప్రశాంత్, మార్త సాయి, నదీమ్, సీతారాం, గణేష్, వినయ్, ఆకాష్ లు పాల్గొన్నారు.

# రౌడీషీటర్లకు కౌన్సిలింగ్



**వేద న్యూస్, శాయంపేట:**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శాయంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లను మంగళవారం సీఐ రంజిత్ రావు, ఎస్సై జక్కుల పరమేష్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలు మెరుగుపరచడానికి ఈ కౌన్సిలింగ్ వారు నిర్వహించారు .ఎవరైనా ఎన్నికల నియమవాళ్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ , ఎస్ఐలు వారిని హెచ్చరించారు .రౌడీషీటర్ లు ఎలాంటి అవాంఛనీయ కార్యకలాపాల్లో పాల్గొనకూడదని తెలిపారు. శాంతియుత వాతావరణం లో ఎన్నికల నిర్వహణ కోసం సహకరించాలని స్పష్టం చేశారు.

## రాకేష్ కిషోర్ న్యాయవాదిని

# కఠినంగా శిక్షించాలి



**వేద న్యూస్, శాయంపేట:**

సీజేఐ పై దాడికి పాల్పడ్డ రాకేష్ కిషోర్ న్యాయవాదిని కఠినంగా శిక్షించాలని శాయంపేట మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు .సుప్రీంకోర్టులో కేసు విచారణ సందర్భంగా జస్టిస్ గవాయిపై జరిగిన దాడిని ముక్తా కంఠంతో ఖండించారు. ఈ సందర్భంగా వంగర సాంబయ్య మాట్లాడుతూ సోమవారం రోజు సుప్రీంకోర్టులో జరిగిన దాడి భారత రాజ్యాంగంపై జరిగినదిగా భావిస్తున్నామని అగ్ర వర్ణాల వారు న్యాయమూర్తులను బెదిరించడం ప్రభావితం చేయటం భారత రాజ్యాంగానికి మంచిది కాదని వారు అన్నారు. పొరుగున ఉన్న నేపాల్ ,శ్రీలంకలో దేశాలలో తిరుగుబాట్లు గమనించాలని అన్నారు. ఈ దేశంలో రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తాం అనుకుంటే ఈ దేశంలో ఉన్న ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీలు అనిగిమనిగి ఉండాలని చూస్తే త్వరలో ఏదో ఒక రోజు కచ్చితంగా మీ ప్రభుత్వాలను కూకటి వేళ్ళతో కూలుస్తారని అన్నారు. సుప్రీంకోర్టులో దాడికి పాల్పడ్డ న్యాయవాది రాకేష్ కిషోర్ ను అరెస్టు చేయడం మూడు గంటల్లో విడుదల చేయమనేది పౌరుడికి వర్తించాలని కోరారు. ఈ దేశంలో ఉన్న రాజకీయ పార్టీలు ఏకమై జరిగిన ఘటనకు వ్యతిరేకంగా రాజ్యాంగ పరిరక్షణకు పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింతల భాస్కర్, వైనాల సాంబయ్య, మొగ్గం సుమన్, అంకేశ్వర ఐలయ్య, అరికెళ్ల దేవయ్య, ప్రభాకర్, పైడి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం




**వేద న్యూస్, శాయంపేట:**

నిజమైన అభివృద్ధి బిజెపితోనే సాధ్యం అని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజల ఓట్లను దోచుకోవడం కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు డోకా కార్డ్ ,బాకీ కార్డు పేరుతో కొత్త రాజకీయ డ్రామాలు ఆడుతున్నాయన్నారు. ప్రజల నిజమైన సమస్యలను పక్కనబెట్టి, తప్పుడు హామీలతో రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నించడం ప్రజాస్వామ్యానికి అవమానమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల భావోద్వేగాలతో ఆడుకుంటూ, నమ్మకాన్ని మోసం చేస్తోందన్నారు. గతంలో ఇచ్చిన రుణమాఫీ, గృహనిర్మాణం, ఉచిత విద్యుత్, మహాలక్ష్మి, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, ఉద్యోగాల వంటి వాగ్దానాల్లో ఒక్కటీనిలబెట్టుకోలేకపోయిందని మండిపడ్డారు. భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల మేలు కోసం నిరంతర కృషిచేస్తుందని అన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన పేదలకు గృహ సౌకర్యం కల్పించడానికి లక్షలాది ఇళ్ల నిర్మాణంలో ఉన్నాయి. ఉజ్వల యోజన గ్యాస్ సబ్సిడీ ద్వారా గ్రామీణ మహిళల ఆరోగ్య భద్రత,పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ప్రతి రైతుకు సంవత్సరానికి రూ 6,000 రూపాయలు నేరుగా అందించడం,ఆయుష్మాన్ భారత్ పేదలకు రూ 5 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు,స్వచ్ఛ భారత్ మిషన్ ప్రతి గ్రామం పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉండేలా చర్యలు,డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్కిల్ ఇండియా యువతకు ఉపాధి అవకాశాల పెంపు, దేశీయఉత్పత్తి అభివృద్ధికేంద్ర పథకాలు ప్రతి గ్రామానికి చేరేలా బీజేపీ కార్యకర్తలు అహర్నిశలు శ్రమిస్తున్నారు అన్నారు. తాగునీరు, రహదారులు, పాఠశాల అభివృద్ధి వంటి స్థానిక సమస్యలను గుర్తించి అధికారులకు నివేదికలు సమర్పిస్తున్నారు అన్నారు. యువతకు నైపుణ్య శిక్షణ, మహిళలకు ఆర్థిక సాధికారత కార్యక్రమాలు కొనసాగుతున్నాయి అని కొనియాడారు. ప్రజల మోసపూరిత కార్డుల రాజకీయాలకు తావివ్వకుండా, అభివృద్ధి కోసం కృషి చేసే భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇవ్వండి అన్నారు. నిజాయితీతో కూడిన పరిపాలనకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు భూతం తిరుపతి, మామిడి విజయ్, జిల్లా సీనియర్ నాయకులు బాసాని విద్యాసాగర్, వనం దేవరాజ్, గడ్డం రమేష్ ,ఉప్పు రాజు, మోత్కూరి సత్యనారాయణ, యువమోర్చా జిల్లా నాయకులు లడే శివ, కొత్తపెల్లి శ్రీకాంత్, బత్తుల రవి తదితరులు పాల్గొన్నారు.

# వింద్రాణి అవార్డుకి ఎంపికైన హాసిని



**వేద న్యూస్, వరంగల్:**

గోపాలపూర్ కి చెందిన కూచిపూడి, నాట్యచారిని కుమారి పంజాల హాసిని లాస్య డాన్స్ ఫ్లై లి చెన్నైలో నిర్వహించే జాతీయ స్థాయి శాస్త్రీయ నృత్య కళాకారుల పోటీలో వింద్రాణి అవార్డుకు ఎంపిక అయినట్లు అ సంస్థ నుండి ఆహ్వానం అందుకోంది. ఈ కార్యక్రమంలో దేశ నలుముల నుండి అత్యంత అద్భుత ప్రతిభ కనపరిచిన పలువురికి ఈ నెల 19 న వింద్రాణి అకార్డును చెన్నైలో ప్రధానం చేయ్యనున్నారని తెలిపారు. వరంగల్ నగరానికి చెందిన ఎన్ సి ఎన్ కళాక్షేత్రం నాట్య గురువు కోంతం వెంకటేశ్వర్లు వద్ద నాట్యంలో శిక్షణ తీసుకుంటున్న పంజాల హాసిని ని తల్లిదండ్రులు పలువురు ప్రముఖులు మరియు నాట్య గురువు కోంతం వెంకటేశ్వర్లు తోటి విద్యర్థులు అభినందించారు.

వేద న్యూస్

బుధవారం అక్టోబర్ 08, 2025

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి బిజెపి సిద్ధం

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ సిద్ధంగా ఉందని వేములపల్లి బీసీ మోర్చా అధ్యక్షులు పేరబోయిన సైదులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు.ఒకప్పుడు గ్రామాలలో ఇద్దరుకు మించి నాయకులు బిజెపి పార్టీలో ఉండేవారు కాదని.... ప్రస్తుతం కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు దీటుగా బిజెపి పార్టీ పుంజుకుందని పేర్కొన్నారు. దేశంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీ అని బిజెపి పార్టీకి ఆ ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. మోడీ నాయకత్వంలో రాష్ట్రాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని పేర్కొన్నారు. బిజెపి పార్టీ నమ్మిన సిద్ధాంతాన్ని అనుసరించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తానని తెలిపారు. నిరుపేద కుటుంబం మారుమూల గూడెం నుంచి వచ్చిన నేను బిజెపి పార్టీలో ప్రస్థానం మొదలు పెట్టానని స్పష్టం చేశారు. బిజెపి పార్టీ తెలియని గ్రామాలలో మోడీ నాయకత్వం గురించి కేంద్ర పథకాల గురించి విస్తృతంగా ప్రచారం చేశానని తెలిపారు. ఇన్ని కష్టాలు ఒడిదుడుకులు అవమానాలు కూడా ఎదుర్కొంటూ.... వచ్చిన నేను ఇచ్చిన మాట నమ్మిన సిద్ధాంతం గురించి బిజెపి పార్టీలో ఉంటానని స్పష్టం చేశారు. పార్టీ టిక్కెట్ ఎవ్వరికీ వచ్చినా బిజెపి పార్టీ అభ్యర్థి కోసం కష్టపడి పనిచేస్తానని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# హైడ్రాను అభినందించిన హైకోర్టు

భయంగా ఉన్న ప్రాంతాన్ని చెరువుగా అభివృద్ధి చేసిన తీరు హర్షణీయం. బతుకమ్మకుంట సర్వాంగ సుందరంగా మారి.. ఆ పరిసర ప్రాంతాల ప్రజలకు ఎంతో ఆహ్లాదాన్ని ఇస్తోంది. ఆ పరిసర ప్రాంతాలకు వరద ముప్పు తప్పించడమే కాకుండా.. భూగర్భ జలాలను కూడా పెంచింది. గచ్చిబౌలిలోని మల్కం చెరువును చూసినా ఆహ్లాదంగా కనిపిస్తోంది.

నగరంలో ఇలాగే మరో 5 చెరువుల అభివృద్ధి జరుగుతోంది. చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల పరిధిలో ఎవరివైనా ఇంటి స్థలాలు, భూములు ఉంటే టీడీఆర్ (ట్రాన్సఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్) కింద వారికి సరైన నష్టపరిహారం ఇవ్వాలి. ప్రభుత్వం ఇందుకోసం సరైన విధానాన్ని తీసుకురావాలని చెప్పింది మాధాపూర్‌లోని తమ్మిడికుంట చెరువు పరిధిలోని రెండు ఎకరాలకు సంబంధించిన టీడీఆర్ కేసు విచారణలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయ్ సేన్ రెడ్డిగారు సోమవారం ఈ వ్యాఖ్యలు చేశారు. టీడీఆర్ విషయంలో ప్రభుత్వం సరైన విధానాన్ని పాటిస్తే.. చెరువుల అభివృద్ధికి ఆటంకం ఏర్పడదు. టీడీఆర్ కేసును వాదిస్తున్న సీనియర్ న్యాయవాది ఎస్ శ్రీధర్ కూడా జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి వ్యాఖ్యలపై ఏకీభావం బతుకమ్మ కుంట ప్రస్తావన తీసుకువచ్చి హైడ్రా పనితీరుకు ఇది నిదర్శనమంటూ శ్రీధర్ కితాబు. తమ్మిడికుంటలో భూములు కోల్పోయిన వారికి సరైన టీడీఆర్ అందించాలంటూ శ్రీధర్ విజ్ఞప్తి చేశారు.

# తొలి వరల్డ్ కప్ విజేత.. వెస్టిండీస్ దిగ్గజం కన్నుమూత

**డెస్క్:** వెస్టిండీస్ క్రికెట్‌లో విషాదం నెలకొంది. తొలితరం క్రికెటర్, మొట్టమొదటి ప్రపంచకప్ గెలుపొందిన బెర్నార్డ్ జులియన్ కన్నుమూశాడు. క్లైవ్ లాయిడ్ సారథ్యంలో 1975 ప్రపంచ కప్ విజేతగా అవతరించిన జట్టులో సభ్యుడైన బెర్నార్డ్ 75 ఏళ్ల వయసులో తుదిశ్వాస విడిచాడు. నార్తర్న్ ట్రినిడాడ్‌లో ఆయన మరణించాడని కుటుంబసభ్యులు తెలిపారు. వెటరన్ ప్లేయర్, వరల్డ్ కప్ ఛాంపియన్ అయిన బెర్నాల్డ్ మృతిపట్ల వెస్టిండీస్ క్రికెట్ సంతాపం తెలియజేసింది. 'బెర్నాల్డ్ మరణం మమ్మల్ని ఎంతో బాధించింది. ఆయన జట్టుకు అందించిన సేవల్ని కొనియాడుతున్నాం. విండీస్ జట్టు మొదటి వరల్డ్ కప్ విజేతగా అవతరించడంలో బెర్నాల్డ్ కృషి ఎంతో ఉంది. ఈ కష్టసమయంలో ఆయన స్నేహితులు, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. క్రికెట్ పట్ల ఆయన నిబద్ధత కలకాలం ప్రజల గుండెల్లో నిలిచిపోతుంది. ఆయన ఆత్మకు చేకూరాలని ప్రార్థిస్తున్నాం' అని విండీస్ క్రికెట్ అధ్యక్షుడు కిశోర్ షాల్లో పేర్కొన్నాడు.

# నేను మంత్రి కావడం మా సామాజికవర్గంలో పుట్టడం తప్పా..?

అన్నారు. తాను మంత్రి కావడం మా సామాజికవర్గంలో పుట్టడం తప్పా? అని ప్రశ్నించారు. పొన్నం మాదిరిగా అహంకారంగా మాట్లాడటం తనకు రాదని అన్నారు. ఆయన తన తప్పు తెలుసుకుంటారని అనుకున్నా నని, పొన్నం మారకపోతే జరిగే పరిణామాలకు ఆయనదే బాధ్యతని వెల్లడించారు. పొన్నం వ్యాఖ్యలపై ఖర్గే, మీనాక్షికి లేఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ రాశారు. పొన్నం ప్రభాకర్ తీరుపై ఫిర్యాదు చేశారు. త్వరలో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ఖర్గేను కలుస్తానన్న అడ్లూరి రేపటిలోగా పొన్నం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్‌ల మధ్య తలెత్తిన వివాదంపై పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ స్పందించారు. ఇద్దరి మధ్య చోటు చేసుకున్న వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం జరగడం పొన్నం వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి స్పందించడంతో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ జోక్యం చేసుకున్నట్లుగా తెలుస్తోంది. ఈ ఉదయం ఇద్దరితో ఫోన్‌లో మాట్లాడి వివాదాన్ని మరింత జటిలం చేయవద్దని సూచించినట్లు సమాచారం. ఇద్దరు సమన్వయంతో కలిసి పని చేసుకోవాలని ఒకరికొరు సహకరించుకోవాలని చెప్పినట్లుగా పీసీసీ వర్గాలు తెలిపాయి. పీసీసీ అధ్యక్షుడిగా జోక్యం చేసుకోవడంతో ఇద్దరు మంత్రుల మధ్య చోటు చేసుకున్న వివాదానికి తెరపడినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# ఇండియాతో సిరీస్.. ఆసీస్ వన్డే, టీ20 కెప్టెన్‌గా మిచెల్ మార్ష్



సిడ్నీ: ఇండియాతో జరగనున్న వన్డే, టీ20 సిరీస్‌కు ఆస్ట్రేలియా తమ జట్లను ప్రకటించింది. గాయం నుంచి కోలుకుంటున్న ప్యాట్ కమ్మిన్స్‌ను ఈ సిరీస్‌కు ఎంపిక చేయలేదు. ఆస్ట్రేలియా వన్డే, టీ20 సిరీస్‌కు మిచెల్ మార్ష్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేశారు. అక్టోబర్ 19వ తేదీ నుంచి ఇండియా, ఆస్ట్రేలియా మధ్య తొలి వన్డే జరగనున్నది. వన్డే జట్టులో ఆస్ట్రేలియా కొన్ని మార్పులు చేసింది. వన్డే స్క్వాడ్ నుంచి లబుషేన్‌ను తప్పించింది. అతని స్థానంలో మాథ్యూ రెన్‌షాను తీసుకున్నది. రెన్‌షా ఇప్పటి వరకు ఆస్ట్రేలియా తరపున 14 టెస్టులు ఆడాడు. అయితే 2022 పాకిస్థాన్ టూరులో అతను వన్డే జట్టులో ఉన్నా.. ఇంకా అరంగేట్రం చేయలేదు. కమ్మిన్స్ లేకపోవడంతో.. మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్ ప్రధాన బౌలర్ల పాత్రను పోషించనున్నారు. వీరితో పాటు పేస్ బౌలింగ్ బృందంలో గ్జావియర్ బార్ట్‌లెట్, బెన్ ద్వార్షియస్ ఉన్నారు. బ్యాటర్ రెన్‌షా గత సీజన్‌లో క్వీన్స్‌ల్యాండ్ తరపున భారీగా పరుగులు సాధించాడు. అతను 50 సగటుతో 350 రన్స్ చేశాడు. ఇటీవల శ్రీలంకతో జరిగిన సిరీస్‌లో 80, 106, 62 రన్స్ స్కోర్ చేశాడు. పెర్త్‌లో జరగనున్న ఫస్ట్ వన్డే మ్యాచ్‌కు అలెక్స్ క్యారీ దూరం కానున్నాడు. అక్టోబర్ 15వ తేదీన ఓవల్‌లో జరగనున్న షీఫీల్డ్ షీల్డ్ మ్యాచ్‌లో ఆడనున్నాడు. మణికట్టుకు సర్జరీ కావడం వల్ల గ్లెన్ మ్యాక్స్‌వెల్‌ను టీ20 సిరీస్‌ను తప్పించారు. తొలి రెండు టీ20 లకు మాత్రమే ఆస్ట్రేలియా జట్టును ప్రకటించింది. ఇండియాతో మొత్తం మూడు వన్డేలు, అయిదు టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి. వన్డే జట్టు: మిచెల్ మార్ష్, గ్జావియర్ బార్ట్‌లెట్, అలెక్స్ క్యారీ, కూపర్ కన్నోలీ, బెన్ ద్వార్షియస్, నాథన్ ఎల్లిస్, కెమరూన్ గ్రీన్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్,జోష్ ఇంగ్లిష్, మిచెల్ ఓవన్, మాథ్యూ రెన్‌షా, మాథ్యూ షార్ట్, మిచెల్ స్టార్క్, ఆడమ్ జంపా.

టీ20 జట్టు: మిచెల్ మార్ష్, సీన్ అబాట్, గ్జావియర్ బార్ట్‌లెట్, టిమ్ డేవిడ్, బెన్ ద్వార్షియస్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కుహనెమన్, మిచెల్ ఓవన్, మాథ్యూ షార్ట్, మార్కస్ స్టోయినిస్, ఆడమ్ జంపా.

# బంగారం హై జంప్.. ఒక్కరోజే 2,700 పెరిగిన తులం ధర


డెస్క్ : సామాన్యులను ఊరిస్తున్న బంగారం.. సంపన్నులనూ సవాల్ చేస్తున్నది. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డుల్ని బద్దలుకొడుతున్న పసిడి ధరలు.. రాకెట్ వేగంతో పైపైకి పరుగులు పెడుతున్నాయి. సోమవారం ఒక్కరోజే తులం రేటు దాదాపు రూ.3,000 ఎగబాకింది. ఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాములు రూ.2,700 ఎగిసి, మునుపెన్నడూ లేనివిధంగా రూ.1,23,300 పలికింది. దీంతో భారతీయ స్పాట్ మార్కెట్‌లో నయా ఆల్‌టైమ్ హై రికార్డు నమోదైనట్టు అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలిపింది. హైదరాబాద్‌లో బంగారం ధరల విషయానికొస్తే.. 24 క్యారెట్ తులం రూ.1,20,330గా ఉన్నది. సోమవారం రూ.1,370 పెరిగింది. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) 10 గ్రాములు రూ.1,250 ఎగిసి రూ.1,10,700 వద్ద నిలిచింది. ఇక కిలో వెండి ధర ఢిల్లీలో రూ.1,57,400గా నమోదైంది. ఈ ఒక్కరోజే రూ.7,400 పుంజుకోవడం గమనార్హం. హైదరాబాద్‌లో మాత్రం రూ.1,53,100గా ఉన్నట్టు జ్యుయెల్లర్స్ తెలిపారు. పండుగ సీజన్ దృష్ట్యా సాధారణ కొనుగోలుదారుల నుంచి వెండికి డిమాండ్ ఉందని వ్యాపార వర్గాలు చెప్తున్నాయి. అలాగే పరిశ్రమల నుంచి కూడా ఆదరణ కనిపిస్తున్నదని, దీంతో ధరలు దౌడు తీస్తున్నాయని పేర్కొంటున్నారు. ఈ నెల 18న ధనత్రయోదశి వస్తున్నది. ఈ రోజున బంగారం, వెండి కొనుగోళ్లు శు భప్రదమని దేశంలోని మెజారిటీ ప్రజల విశ్వాసం. అయితే మార్కెట్‌లో ఇప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా.. అప్పటికల్లా రేట్లు ఇంకా పెరిగిపోవచ్చన్న అంచనాలైతే ఉన్నాయి. ఇదే జరిగితే 24 క్యారెట్ గోల్డ్ 10 గ్రాములు రూ.1,50,000 దాటిపోవచ్చన్న అభిప్రాయాలైతే బలంగా వినిపిస్తున్నాయి. కిలో వెండి రేటూ రూ.1,80,000 దాటుతుందనే అంచనాలున్నాయి. ఇప్పటికే ఫ్యూచర్ మార్కెట్‌లో రేట్లు భగ్గుమంటున్నాయి. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)పై డిసెంబర్ డెలివరీకిగాను 10 గ్రాములు రికార్డు స్థాయిలో రూ.1,20,075 పలికింది. అలాగే కిలో వెండి రూ.1,47,977 పలికింది.

# డిజిటల్ చెల్లింపుల రంగంపై దృష్టి.. పీఓఎస్ డివైజ్‌లను లాంచ్ చేసిన జోహో



డెస్క్ : తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌పై ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు దాఖలైంది. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని, అందుకు ఆయనపై అట్రాసిటీ కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. సహచర మంత్రి అన్న విజ్ఞత లేకుండా, ప్రజల్లో ఉన్నామనే ఆలోచన లేకుండా మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రి లక్ష్మణ్‌ను దూషించడం సరికాదని, దీనిని తాము ఖండిస్తున్నామని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలను తక్షణమో సుమోటోగా స్వీకరించి అట్రాసిటీ కేసు నమోదు చేయడంతోపాటు కమిషన్ తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, అసెంబ్లీ స్పీకర్, కార్యదర్శిల దృష్టికి తీసుకువెళ్లాలని వారు కోరారు. : డిజిటల్ చెల్లింపుల రంగంలో పాతుకుపోయిన ఫోన్ పే, జీపే, పేటీఎమ్‌కు సవాలు విసిరేందుకు అరట్టై రూపకర్త, జోహో కార్పొరేషన్ వ్యవస్థాపకులు శ్రీధర్ వెంబు సిద్ధమయ్యారు. ఆయన సారథ్యంలోని జోహో తాజాగా పాయింట్ ఆఫ్ సేల్ డివైజ్‌లను మార్కెట్‌లోకి ప్రవేశపెట్టింది. వీటి సాయంతో వ్యాపారులు కస్టమర్ల నుంచి నేరుగా చెల్లింపులు స్వీకరించగలుగుతారు. తన సాఫ్ట్‌వేర్ ఎకోసిస్టమ్‌తో ఈ డివైజెస్‌ను ఏకం చేయాలనే వ్యూహంతో సంస్థ ముందుకెళుతోంది. దేశీ యాప్ అరట్టైతో జోహో పే చెల్లింపుల వ్యవస్థను త్వరలో అనుసంధానం చేస్తామని శ్రీధర్ వెంబు తెలిపారు. ఎమెంట్ ఎగ్రిగేటర్ సేవలు అందించేందుకు గతేడాది జోహోకు ఆర్బీఐ అనుమతులు లభించాయి. ఆన్‌లైన్ చెల్లింపులకు సంబంధించి పలు సాఫ్ట్‌వేర్‌లతో కూడిన ప్రత్యేక సూట్‌ను జోహో ఇప్పటికే లాంచ్ చేసింది. ఇక తాజా పీఓఎస్ డివైజులతో వ్యాపారులు కస్టమర్ల నుంచి డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు, యూపీఐ, మొబైల్ వాలెట్ల ద్వారా డబ్బులు స్వీకరించగలుగుతారు. గ్లోబల్ ఫిన్ టెక్ రంగం, డిజిటల్ చెల్లింపుల సాధనాలపై తాము దృష్టిపెట్టినట్టు శ్రీధర్ వెంబు తెలిపారు. ఈ దిశగా ఎన్‌పీసీఐకి చెందిన ఎన్‌బీబీఎల్‌తో తాము భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు.

# మళ్లీ జోష్‌లో స్టాక్ మార్కెట్లు.. రికార్డ్ స్థాయిలో నిఫ్టీ, ఇన్వెస్టర్లకు ఊరట




**డెస్క్:** తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌పై ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు దాఖలైంది. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని, అందుకు ఆయనపై అట్రాసిటీ కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. సహచర మంత్రి అన్న విజ్ఞత లేకుండా, ప్రజల్లో ఉన్నామనే ఆలోచన లేకుండా మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రి లక్ష్మణ్‌ను దూషించడం సరికాదని, దీనిని తాము ఖండిస్తున్నామని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలను తక్షణమో సుమోటోగా స్వీకరించి అట్రాసిటీ కేసు నమోదు చేయడంతోపాటు కమిషన్ తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, అసెంబ్లీ స్పీకర్, కార్యదర్శిల దృష్టికి తీసుకువెళ్లాలని వారు కోరారు.: భారత స్టాక్ మార్కెట్లు మంగళవారం రెండో రోజు కూడా పాజిటివ్ ధోరణిలో కొనసాగాయి. ఈ క్రమంలో ప్రధానంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతి ఎయిర్‌టెల్ వంటి దిగ్గజ కంపెనీల షేర్లలో భారీగా కొనుగోళ్లు జరిగాయి. మధ్యాహ్నం 2 గంటల సమయంలో బీఎస్‌ఈ సెన్సెక్స్ 462.15 పాయింట్లు ఎగసి 82,252.27 స్థాయికి చేరుకుంది. అదే సమయంలో ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ50 సూచీ 124.55 పాయింట్లు పెరిగి 25,197.70 వద్ద నిలిచింది.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073